
# మళ్ళీ... అదే నవ్వు

శ్రీనంది

వాచీలో టైమ్ చూసుకుంటే సరిగ్గా 6 గంటలు. పొద్దున్నే పేపర్ చదివే అలవాటు వున్న నాకు కిటికీలోంచి చూడగానే ట్రైన్ స్టేషన్‌లో ఆగిందని అర్థమైంది. పొద్దున్నే న్యూస్‌పేపర్ చదవనిది మనకు పొద్దుగడవదు. ప్లాట్‌ఫాంపై పేపర్ కొని తీరిగ్గా నా బెర్త్‌లో కూర్చుని పేపర్ చూడడం మొదలుపెట్టా. నా ఎదురుగా వున్న ఒక యాభైఏళ్ళ పెద్దాయన పేపర్‌వైపే చూస్తున్నాడు. మొహం చూస్తే పేపర్ అడగడానికి మొహమాటపడుతున్నవాడల్లే వుంది.

''పేపర్ కావాలా తీసుకోండి'' అంటూ ఆయన చేతికిచ్చాను.

ట్రైన్ చాలాసేపు ఆగడంతో ''ఏంటి ఇంకా బయలుదేరలేదు'' అన్నాను.






ఈ మత్తుకళ్ళ అమ్మాయి పేరు నిషా. టీవీ సీరియల్స్‌లో పేరుగాంచి ఇప్పుడిప్పుడే సినిమాల్లో నటిస్తోంది. నాటక రంగంలో చాలాఏళ్ళుగా కృషిచేస్తున్న నిషా 'గాడ్ ఈజ్ మై బ్యాంకర్' నాటకంలో మదర్ థెరిసా పాత్ర వేసి ప్రేక్షకులను అలరించింది. దీప్తిభట్నాగర్ నిర్మిస్తున్న డైలీ సీరియల్ 'కభీ ఆయే న జుదాయీ'లో మోడ్రన్ గర్ల్‌గా అందాలను ఆరబోసింది. 'కుచ్ మీఠా హో జాయే' సినిమాలో కూడా యాక్ట్‌చేసిన నిషా ఏ పాత్రను ధరించడానికైనా సిద్ధమే అంటోంది. సహనటుడు 'ద్రోణ్'తో ప్రేమాయణం నడుపుతున్న నిషా ఒక సీరియల్‌లో అతని భార్యగా నటిస్తోంది.

''క్రాసింగ్ వుంటుంది బాబూ. అందువల్ల ఆగింది. కనీసం ఇంకో అర్ధగంటైనా పట్టచ్చు'' అన్నాడు ఆయన. అలా మా మాటలు కలిసి అలాగే సాగాయి. కాని ట్రైన్ సాగలేదు. ఇంతలో టీ అమ్మే వాడొస్తే రెండు టీ చెప్పి ఒకటి ఆయనకు ఆఫర్ చేశాను. ఇందాకటి పరిచయం వల్లనేమో వద్దన కుండా తీసుకున్నాడు. మా మాటలు చూసేవా ళ్ళకు బాగా పరిచయం వున్నవాళ్ళ సంభాషణలా వుంది. ఇంతలో ఆయన దిగవలసిన స్టేషన్ వచ్చింది. ఆయన లగేజ్ చాలా వుండడంతో నేను హెల్ప్ చేశాను. ఆయన వెళుతూ నాకు థాంక్స్ చెప్పాడు. థాంక్స్ చెప్పాక,

''మీరు చాలా కలుపుగోలు మనిషిలా వున్నారు. మీతో మాట్లాడుతుంటే టైమే తెలీదు. ఏమైనా చాలా థాంక్స్ బాబు'' అన్నాడు.

ట్రైన్ కదలడానికి సైరన్ వినిపించింది. ఏదో ఆలోచిస్తున్న నేను అసంకల్పితంగా ట్రైన్ ఎక్కాను. డోర్ దగ్గరే నిలబడి అద్దంలో చూస్తు న్నాను. నా మొహంలోకి అలాగే చూస్తు న్నాను. ట్రైన్ చిన్నగా కదులుతోంది. నా ఆలో చనలు కూడా. కాసేపటికి నా ఆలోచనలు ట్రైన్‌తో పోటీపడుతున్నాయి.

''కలుపుగోలు మనిషి'' అని ఆయన అన్న మాటలు నన్ను మళ్ళీ నాలుగేళ్ళ వెనక్కి తీసుకె ళ్ళాయి. నాలుగేళ్ళ క్రితం 'నేనసలు ఎలా వుండేవాణ్ణి'.

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో ఎమ్.ఎ. హిస్టరీ చదవడానికని అనంతపు రంలో సింగిల్ రూమ్ తీసుకుని ఒకడ్నే వుండే వాడ్ని. నాతో ఫ్రెండ్స్ ఎవరూ వుండరు 'ఒంట రితనం' తప్ప. ఒంటరితనమే అప్పటి నా క్లోజ్ ఫ్రెండ్. ఎందుకంటే నేను ఎక్కడున్నా అది నాతోనే అంటిపెట్టుకుని వుండేది. అమ్మా, నాన్న ఇద్దరూ ఎంప్లాయీస్. వాళ్ళకి నేనొ క్కడ్నే. అందువల్లనేనేమో చిన్నప్పట్నుంచి ఒంటరితనం అలవాటయింది నాకెప్పుడూ. నాకో చెల్లో, తమ్ముడో వుంటే బావుండు అని కూడా అనిపించలేదు. చిన్నప్పటి ఒంటరితనం నేను పి.జికి వచ్చినా నాతో అలాగే వుండిపో యింది. నేను నలుగురితో అసలు కలిసేవాడ్నే కాదు. చిన్నప్పటినుంచి ఎవరితోను అభిమా నంగా, ఆప్యాయంగా మాట్లాడింది లేదు, చివ రికి అమ్మా నాన్నతో కడూ. ముభావంగా వుండేవాడ్ని. నాదంటూ ఓ ప్రపంచం – అందులోకి ఎవరికీ అనుమతి లేదు అన్నట్టు వుండేది నా ప్రవ ర్తన. ఆ ప్రవర్తనే నన్ను నలుగురికి దగ్గరికి చేయ కుండా చేసుండొచ్చు.

నా జీవితానికి అప్పుడు ఓ లక్ష్యం అంటూ లేదు. ఏదో చదువుతున్నా అంతే. ఇలా వుండాలి అలా వుండాలి - ఇది చేయాలి - అది చేయాలి - ఇవేమీ వుండేవి కావు. నాకు నా సబ్జెక్ట్ చదవడం, సాహిత్యం చదువుకోవడం, సాయంత్రం అలా రోడ్డుమీదకెళ్ళి వేడివేడి బజ్జీలు తిని, టీ తాగడం, ఇవే అప్పట్లో నా జీవిత ప్రధాన భాగాలు.

ఆరోజు నాకు బాగా గుర్తు. లైబ్రరీలో కొత్త నవల తెచ్చుకోవడానికని బయలుదేరాను. జీన్స్ ప్యాంట్, షార్ట్‌లెంగ్త్ షర్ట్ వేసుకుని లైబ్రరీకి వెళ్ళి విశ్వనాథుని సు'మధుర' రచన ఏకవీర తీసుకున్నాను. ఇంతలో ఎవరో ఒకావిడ వచ్చి లైబ్రేరియన్‌ను ఏకవీర వుందా అని అడిగింది. ఆయన ఒక కాపీనే వుంది - అది కూడా ఈ అబ్బాయి తీసుకున్నాడు అని చెప్పింది. నేనావిడను పట్టించుకోలేదు. నేనెప్పుడూ అంతే నలుగురి బాధలు, బంధ్రిలు - కష్టాలు నష్టాలు ఇవేమీ పట్టించుకోను.

ఆమె "అరె ఏకవీర దొరుకుతుందని ఆశగా వచ్చానే" అంది.

నేను మామూలుగా ఆమెవైపు తిరిగి చూశాను. కొన్ని క్షణాల తర్వాత "మీకు ఏకవీర కావాలా, తీసుకోండి" అన్నాను. నిజం చెప్పాలంటే ఆవిడ అడిగిందని కాదు. ఆమె చేతిలో విశ్వనాథుల వారిదే 'చెలియలి కట్ట' వుంది. అది నేను అంతకు ముందెన్నడూ చదవలేదు. ఏకవీర అయితే ఇంతకు ముందే చదివాను. ఆవిడకు ఏకవీరనిచ్చి నేను చెలియలకట్ట తీసుకున్నాను. ఆవిడ థాంక్స్ చెపుతున్నా బయటకొచ్చేశాను. ఇంతలో ఆవిడ నా వెంటే వచ్చింది.

"చూడటానికి యువతరం ప్రతినిధిలా వున్నారు. ఈ పాతకాలపు సాహిత్యం చదవడం ఆశ్చర్యంగా వుందే" అంది.

"నాకు సాహిత్యమంటే ఇష్టం" అన్నాను నా ధోరణిలో.

ఆవిడ నాతోపాటు వస్తోంది. నా దగ్గరగా పక్కనే నడుస్తోంది.

"ఏకవీర నాకిచ్చినందుకు థాంక్స్. నేను చదివాక మీకే ఇస్తాను" అంది.

"నేను ఆల్రెడి మూడుసార్లు చదివాను" అన్నాను గర్వంగా.

ఆమె నిలబడి "మరి నేనెన్నిసార్లు చదివానో తెలుసా" అంది దబాయింపుగా. నాకు అడగాలని లేదు. సీరియస్‌గా తలవంచుకున్నా.

"చెప్పనా... నా పదమూడో ఏటనుంచి చదువుతూనే వున్నా" అంది.

తలెత్తి ఆమెవైపు చూశాను. ముప్పై అయిదు, నలభై మధ్య వుంటుంది వయసు. నలుపు ఎరుపు కలిస్తే ఎలా వుంటుందో అలా వుంది కలర్. పొడవైన ముక్కు. విశాలమైన కళ్ళు. పావలా బిళ్ళంత బొట్టు. కళ్ళకు కాటుక, పొడవైన జడ, జడలో ఓ ఎర్రమందారం 'బాపు'రే అనుకున్నా బాపు ఓ ప్రౌఢ బొమ్మ గీస్తే ఇలాగే వుంటుందా అనుకున్నా. నా జీవితంలో ఓ మనిషి గురించి ఆలోచించడం ఇదే ఫస్ట్‌టైమ్. ముఖ్యంగా ఆమె నవ్వు మల్లెపూవంత స్వచ్ఛంగా వుంది. ఆమె నవ్వు మత్తుగా వుంటుంది.

**తలెత్తి ఆమెవైపు చూశాను. ముప్పై అయిదు, నలభై మధ్య వుంటుంది వయసు. నలుపు ఎరుపు కలిస్తే ఎలా వుంటుందో అలా వుంది కలర్. పొడవైన ముక్కు. విశాలమైన కళ్ళు. పావలా బిళ్ళంత బొట్టు. కళ్ళకు కాటుక, పొడవైన జడ, జడలో ఓ ఎర్రమందారం 'బాపు'రే అనుకున్నా బాపు ఓ ప్రౌఢబొమ్మ గీస్తే ఇలాగే వుంటుందా అనుకున్నా.**

తన గురించి చెప్పింది. పేరు ఉద్యోగం లాంటివి. తెలుగు టీచరట. నా గురించి అడిగితే రెండు ముక్కల్లో చెప్పాను. పేరు, చదువు.


"ఎప్పుడూ చూసినా మూడీగా వుంటావే" అంది అప్పటికేదో నన్ను చాలాసార్లు చూసినదానిలా. ఇంతలో నేనుంటున్న ఇంటి కాంపౌండ్ వచ్చింది. కింద రెండు పోర్షన్‌లు, పైన ఒక చిన్న రూమ్. ఆ రూమ్‌లోనే నేనుండేది. గేట్ తీశాను లోపలికెళ్ళడానికి. ఆవిడ కూడా నాతోపాటే లోనికొచ్చింది.

"మీరెక్కడికి" అన్నాను.

"పైన నువ్వు నెలరోజులుగా వుంటున్నావు. మరి నేను కింద మూడేళ్ళుగా వుంటున్నా" అంది.

నేనసలు ఆవిడ కిందనే వున్నా కూడా గమనించలేదెప్పుడూ. నా ప్రవర్తనే అంత. నేను బాగా గమనించింది రెండే పైన ఆకాశం, కింద భూమి.

మూడు రోజుల తరువాత ఆమె నాకు కనిపించింది. 'ఇదిగోండి మీ ఏకవీర' అంటూ నా చేతుల్లో పెట్టింది. తీసుకుని నవ్వాను. నేనలా ఎదుటి మనిషిని చూసి నవ్వడం చాలా అరుదు.




"మీక్కూడా నవ్వడమొచ్చే" అంది వెటకారంగా.

ఆరోజునుంచి నాకామెతో పరిచయం చేసుకోవాలనిపించింది. నా మనసు తెగ ఆరాటపడుతోంది. కారణం నాతో ఎవరు ఆమెలా ఎప్పుడూ మాట్లాడకపోవడమేనేమో. ఈ విషయమే ఆమెతో చెప్పాను. ఇక అప్పట్నుంచి మా పరిచయం అలా కొనసాగింది. ఒక నెలలో నాలో ఎంతమార్పో చెప్పలేను. ఆమె నాకు చాలా విషయాలు చెప్పింది. ఎదుటివాళ్ళు పరిచయం లేకపోయినా చిరునవ్వుతోనే సంభాషించాలని. ఆమె నాకు నేర్పిన తొలిపాఠం. అలా ఎన్ని పాఠాలో. పదహారు సంవత్సరాలుగా చదువుతున్న ఈ చదువు ఆమె నేర్పిన చదువు ముందు చాలా తక్కువ. అలా అలలు అలలుగా సాగిపోతుండేది మా స్నేహం. క్లాస్‌లో ఎవరితోను పెద్దగా మాట్లాడని నేను అందరిని పలకరించడం నేర్చుకున్నాను. ఒక్కసారిగా అందరిలో ఆశ్చర్యం. తరువాత రోజుల్లో వాళ్ళు నన్ను ఆప్యాయంగా పలకరించడం నాకెంతో ఆనందాన్నిచ్చింది. ఇంతకాలం ఏం కోల్పోయానో అర్థమైంది.


ఓరోజు ఆమెనడిగా పరిచయంకొద్దీ....

"ఏకవీర మీ పదమూడో ఏటనుంచి చదువుతున్నాను అన్నారు కదా! అంతలా చదవడానికి కారణమేమిటి" అన్నాను.

మళ్ళీ నవ్వు... నన్ను మనిషిని చేసిన ఆ నవ్వంటే నాకూ చాలా ఇష్టం. "చెప్పక తప్పదా!"

అంది.. తలూపాను తప్పదన్నట్లుగా.

''నా పదమూడో ఏట నాకో లవ్‌స్టోరీ వుండేది. ఇప్పుడంటే యూత్ ఫాస్ట్ కాని అప్పట్లో ఇలా వుండేది కాదు. మా పెరట్లో పూచే ఎర్రమందారాన్ని పెట్టుకుని కిటికీ దగ్గర అద్దం ముందు నిలబడి చూసుకునేదాన్ని. వీధి చివర ఓ అబ్బాయి నావైపే చూసేవాడు. మొదట్లో ఏదో అనుకున్నా. కాని ప్రతిరోజు అలాగే అక్కడ నిలబడి చూసేవాడు. కొంతకాలానికి నేను కూడా అతన్ని చూడటం మొదలుపెట్టా. అలా ఒకరికొకరు చూడడమే తప్ప మాట్లాడిందే లేదు. అదో గొప్ప అనుభూతి అప్పట్లో. ఏకవీర కథానాయిక కూడా అంతేగా. అందుకే నాకు ఏకవీర అంటే అంతిష్టం.




ఎర్రమందారం అన్నా ఏకవీరన్నా చాలాచాలా ఇష్టం'' అంది చిన్నపిల్లలా నవ్వుతూ.

రోజూ సాయంత్రం వాళ్ళింటికెళ్ళడం సాహిత్యం గురించి చర్చించడం, సాహిత్యంలో నాకు తెలిని విషయాలు తెలుసుకోవడం. అంతవరకు సాహిత్యం అంటే టైమ్‌పాస్‌గా అనుకున్న నేను దాని విలువేంటో తెలుసుకున్నాను. ఓరోజు అలా మాటల సందర్భంలో ''నీకు సాహిత్యం మీద మంచి ఐడియా వుంది. హిస్టరీ నీవు చదివే సబ్జెక్ట్. ఇవి రెండూ ఆప్షనల్స్‌గా సివిల్స్ ట్రై చెయ్యొచ్చుగా'' అంది. ఆమె ఏది చెప్పినా చెయ్యాలనిపిస్తుంది. అంతవరకు ఏ ఆశయం లేని నాకు సివిల్స్ ఆశయంగా మారిపోయింది. సీరియస్‌గా సివిల్స్ ప్రిపరేషన్ మొదలుపెట్టాను.

అప్పటికే మామీద మొదలైన గాలి వార్తలు మా చెవినపడ్డాయి. ఈ విషయం ఆమెతో చర్చిస్తే మన మధ్య ఏ విషయం లేనప్పుడు సమాజానికి భయపడనవసరం లేదంది.

వాళ్ళాయనతో నేను మాట్లాడింది మూడు నాలుగు సందర్భాలే. ఆయన చాలా నెమ్మదస్తుడు, మంచివాడు. ఆయన నాకు తెలిసి ఎప్పుడూ మా పరిచయాన్ని తప్పుగా అనుకోలేదు.

నేను ఐ.ఎ.ఎస్. సెలెక్ట్ అయ్యాను. నా ఆనందానికి అవధులు లేవు. నా విజయానికి ఆమె ఎంతో సంతోషించింది. ఈ సందర్భంలో మీకేం కావాలి అనడిగాను. ఒక ఎర్రమందారం తెచ్చిమ్మంది. వెంటనే తెచ్చిచ్చాను.

ట్రైనింగ్ వెళుతున్న నాకు సెండాఫ్ ఇవ్వడానికి స్టేషన్‌కు వచ్చింది. ఆమెను వదిలి దూరంగా వెళుతున్నందుకు బాధగా వుంది. ఆమెకూ అంతే. బాధలో ఎక్కువ మాట్లాడలేకపోయాం. ట్రైన్ బయలుదేరడానికన్నట్లు అనౌన్స్‌మెంట్ వినిపిస్తోంది. ఓ ఎర్రమందారాన్ని, ఏకవీర నవలను ఆమెకందించాను. తీసుకుని ఆమె ఓ లెటర్ నా చేతికిచ్చి ట్రైన్‌లో చదువుకొమ్మంది. ట్రైన్ ఎక్కాను. ట్రైన్ చిన్నగా కదులుతోంది. అమ్మా నాన్నను వదిలినప్పుడు కూడా నేనంతలా బాధపడలేదు. కారణం ఆమె అమ్మలా ప్రేమను పంచింది. నాన్నలా బాధ్యత తీసుకుంది. నా కళ్ళల్లో నీళ్ళు బయటకు రావడానికి ప్రయత్నిస్తున్నాయి. ట్రైన్ దూరం అవుతుండడం, నా కళ్ళల్లో నీళ్ళుండడం మూలాన ఆమె చెయ్యి వూపడం మసకమసకగా కనిపిస్తోంది.

వెంటనే ఏం రాసిందోనని లెటర్ చించి చదివాను.

''నిర్ణయాలు సొంతంగా తీసుకోవడం నేర్చుకో
పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం మార్చుకో
ఎవరి మీదా ఆధారపడకు
గడచిపోయిన దాని గుర్చి ఆలోచించి కాలం వృధా చేయకు
ఆశతో భవిష్యత్‌ను చూడు''

ఇదే నా చివరి పాఠం

నీ

***

కొద్దికాలం మామధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు సాగాయి. ఏమైందో, ఏమో హఠాత్తుగా ఆగిపోయాయి. నేను చాలా రాశాను కాని రెస్పాన్స్ లేదు. కొద్దికాలానికి నా లెటర్స్ అన్ని తిరిగి వచ్చాయి. వాటితోపాటు మరో లెటర్. అది ఆ ఇంటి ఓనర్ రాసినది. ఏం రాశాడో చదవాలని టేబుల్ ముందు కూచున్నాను. ఇంతలో కరెంటు పోయింది. అంతా చీకటి. కొవ్వొత్తి వెలిగించాను. చించి లెటర్ చదివాను.

ఒక్కసారి లెటర్ చదవగానే నా మనసు మొత్తం చీకటయింది. నా జీవితానికి వెలుగు పంచిన వ్యక్తి నా మనసునిండా చీకటి నింపిపోయింది. గట్టిగా ఏడ్వాలనిపిస్తోంది. కరెంటు ఎప్పుడొచ్చిందో తెలీదు. ఫ్యాను గాలికి టేబుల్ మీదున్న కాగితాలు ఎగిరిపోయాయి. వాటిలో ఒక కాగితం నా మొహంమీద వచ్చి పడింది. నా కన్నీళ్ళను ఆ కాగితం పీల్చుకుంటోంది. ఆ పేపర్ తీసుకున్నాను. చివరిసారి ట్రైన్‌లో ఆమె నాకిచ్చిన లెటర్. నాకా లెటర్ చివరి వాక్యాలు బాగా కనిపిస్తున్నాయి. తను ముందే ఊహించిందా!

''గడచిపోయినదాన్ని గుర్చి ఆలోచించి కాలం వృధా చేయకు
ఆశతో భవిష్యత్‌ను చూడు''.

ఇంతకీ ఏమైందనేగా మీ అనుమానం (సందేహం)

''మద్రాసు మెరీనా బీచ్‌లో అడుగులేస్తూ యువజంటలా నడుస్తున్న ఆ జంటను చూసి సముద్రుడికి కన్నుకుట్టి సునామీ రూపంలో కబళించాడు''

తనెక్కడికి పోలేదు నాతోనే వుంది. ఇది నా ఫీలింగ్.

నా బుక్స్‌రాక్‌లో ఏకవీర నవల్లో వుంది.

మా ఇంటి పెరట్లో కనిపించే మందారంలోనే వుంది.

నాతోనే వుంది. కానీ ఆ నవ్వు మాత్రం లేదు. చాలాచోట్ల వెతికాను దొరకలేదు.

ఇప్పుడు నేను జె.సిగా జాబ్ చేస్తున్నాను. మా ఆవిడ డెలివరీ అయిందని మా నాన్న నిన్న ఫోన్ చేశాడు. అందుకే నేను మావూరొచ్చాను. నా ఆలోచనల్లోంచి బయటికొచ్చేలోగా మా వూరొచ్చింది. తిన్నగా మా ఇంటికెళ్ళిపోయాం.

ఊయల్లో నా చిట్టిపాప పడుకునుంది. చిన్నప్పుడు జాషువా 'శిశువు' జ్ఞాపకమొచ్చింది. నా చేతుల్లోకి తీసుకున్నాను. చిట్టిపాప కళ్ళు, పెదాలు రెండూ ఒకేసారి విప్పింది. నా మొహంలో భావాలు మారిపోయాయి. ఈ ప్రపంచంలో మనకి ష్టమైంది పోగొట్టుకున్నాక దానంతట అదే తిరిగొస్తే పొందే ఆనందం. విలువైన ఆనందం. తరిగిపోని ఆనందం.

''ఈ నవ్వుకోసమేనా ఎప్పుడూ వెతుకుతుంటారు'' అంది మా ఆవిడ నవ్వుతూ.

నవ్వుతూనే సమాధానం చెప్పాను.

''మరీ ఆ పేరే పెడదామా'' అంది నన్ను అర్థం చేసుకున్న నా భార్య.

అదే పేరు.

మళ్ళీ ... అదే నవ్వు

మళ్ళీ.... అదే నవ్వు.

ఇంతకీ మా పాప పేరు చెప్పలేదు కదూ!

సుహాసిని...!

★